


వర్షం. ఒకటే వర్షం. బురద. ఎటు చూసినా బురద. చినుకులు. తుంపర చినుకులు. ఈదర. చలి. చలి. ఈదర. వాతావరణం అంతా కసుక్కు కిసుక్కు కిసుక్కు కసుక్కు.

విడవని దుఃఖంలా వెలవని వర్షం తెరలు తెరలుగా. పొరలు పొరలుగా పొంగుతూ చల్లారుతూ ఉంది.

కన్నీటి ధారలు కారి కారి నానిన గుడిసెల చూరు కళ్ళు ఉబ్బి ముఖం జేవురించింది.

చీకటీ కాదు. అది వెలుగూ కాదు.

ఏడ్చి ఏడ్చి గుండె బరువు దిగిపోయాక దుఃఖమూ, సంతోషమూ కాని విస్మృతువ నిర్వికారతలా వుంది.

అది ఉదయమో సాయంత్రమో తెలియడం లేదు.

మూడు రోజుల్నుంచి ముసురు యిదే వరుస.

ఆ చిన్న ప్రపంచం ఆగిపోయింది దినచర్య తప్ప.

ఎవరూ పొలం వెళ్ళింది లేదు.

పశువుల మేపింది లేదు.

పనులు చేసింది లేదు.

ముఘురు.

ఒకటే ముసురు.

చీటలు వారిన నేల తల్లి గుండెల్ని ఆర్ద్రతతో తడుపుతున్నట్టుగా ముసురు.

పచ్చి.

అంతా పచ్చి పచ్చి.

ఎక్కడ చూసినా భూమంతా పచ్చగ.

ప్రకృతి పచ్చదనాన్ని కడుపారా కన్న 'భూమి' బాలెంత పెయిలా పచ్చిగ. పచ్చగ.

ఆ గుడిసె పచ్చి.

అది ఉరిసి పచ్చి.

అది అటు ఇటు తడిసి పచ్చి.

చెమ్మగిల్లిన నయనాల్లా పచ్చి.

చలి.


చలి చలి.


చలి కాలంలా చలి.

ఈదర ఈదర.

చీదర చీదర.

మానసికహింసలా. నెత్తురు కారని హత్యలా. చలి ఈదర.





# పాలు

## బి. యస్. రాములు

మసనంతా కసుక్కు కిసుక్కు.

కుక్క నులక మంచంమీద గుడిసెలో ఉన్న మొత్తం బట్టలు ఓ పక్కన.

ఉరుసుడుకు సగం తడిసిన దుప్పటి కప్పుకుని వణుకుతోన్న గంగపోషంమరో పక్కన.

జ్వరం వచ్చిన పసికందు నిద్రపోతూ మధ్యన.

నానిన కట్టెలు. నానిన పొయ్యిలో ఊదుతూ అవస్థ పడుతోన్న తల్లి ఎల్లవ్వ యింకో పక్కన.

"మక్క ప్యాలాలు మా ఏంచు తగని నువ్వు ఈయేడన్న బడికోవాలె బాంచెన్" వూదుతూ వేడుకుంది తల్లి ఎల్లవ్వ గంగ పోషంను.

'నీయవ్వ ! నేను వోనువో' దుప్పటి మరింత గట్టిగా కప్పుకుంటూ అడ్డంగా ఊగుతూ అన్నాడు గంగపోషం.

"ఎందుకుర?"

"సారు గొడుతడు"

"మంచిగ సదువుకుంటె ఎందుకు కొడుతడు బిడ్డా?"

"నీయవ్వ ! ఎప్పుడు సదువుకోవాలె? ఇంటికొత్తె ఈడ పని. పంతులింటికోతె ఆడపని. బళ్ళెకోతె సార్ల పని. ఇగ ఏడ సదువాన్నే"

"బళ్ళె సార్ల పనేంటిదిర?"

"నేను మనింటికాడ పంతులింటికాడ పని జెయ్యంగ సూత్తలేరా సార్లు? బళ్ళె కోయినంక సార్లు గూడ, గసొంటి పనే జెప్పి అటీటు తోలేసినుర్రు నన్ను. నేను వోను."

'సదువుకుంటె మంచి నౌకరి దొరుకుతదిర!' బుజ్జగించింది, వచ్చి బాలెంత నిడిచి అక్కడెక్కడో ఉన్న భర్త నౌకరి తలుచుకుంటూ.

'నాకేమద్దు నౌకరి'

'మరేం జేత్తవుర?'

'తమ్మన్నెత్తుకుంట. తమ్మన్నాడిత్త. నువ్వు పొద్దుందాక తెల్లందాక పంతులింట్ల పనిజేత్తె తమ్మన్నెవలాడిత్తరె మరి?'

'నా కొడుకే' అంటూ సంతోషంగా పుత్రవాత్సల్యంతో కొడుకును రెండు చేతుల్తో నిమిరి నొసట ముద్దుపెట్టుకొంది. వేళ్ళు తన కణతలకు విరుసుకుంది.

అంతలోనే మళ్ళీ రంది.

'మరి పెద్ద పెరిగి నంక ఎట్లర? ఏం పని జేసుకుని బతుకుతవుర?'

'నాయిన్న తీర్గ పనిజేత్త.'

'నాయిన్న పంతులు కార్ఖానాల.నేను ఈడ పంతులింట్ల.యిద్దరం పనిజేత్తెనతెం పొట్టకు గడుత్తలెదు. రేపు నీకు లగ్గమై పెండ్లామచ్చి నంక నీ పెండ్లాంకేం పెడుతవు? మమ్మునేంం జూత్తవు?'


'నీయవ్వ ! నేను లగ్గమే జేసుకోను పో.'

'నా కొడుకే' అంటూ మళ్ళీ ముద్దిడు కొంది.

ఉప్పు... ఉప్పు... ఉదుతూ, మంగులం లోని మక్కలు పంచుతున్న నవ్వడి.

'నువు సదువుకోవాలె! మంచి నౌకరి జెయ్యాలె!'

'మరి నేను సదువుకోన్నువోతె తమ్మన్నెవలెత్తుకుంటరె?'



## సా స్వరలహరి సా

కడుపునిండ తిండి కరవైనవారలే
బండచాకిరీకి పంతుదార్లు
వారి సేవ కొరకె కాయలలో విహ
రింత్రు నాయకాళి-ధగ్గగరిస

* * *

ఆశయాలలోన ఆశలే మిగిలెను
సేవ మారు పేరు స్వీయ సుఖం
సదభి మతములకును పదవి దదీయని-
సాద పద పదాప పద సదాప

* * *

నీవు నేను వాడు మనము సమానమే
ఐనయపుడు దానమనదేల?
ఎల్లరొక్కరీతినే కష్ట సుఖముల
వారసత్వ మొంద కలవె? సరిగ

* * *

నీలివార్త నమ్మనేలేని రాముండు
నాడు సీత నంపినాడు వనికి
వనితబోసగు తెలిసి. తనతప్పు భావింప
నేటి భర్తవకా—నీవి ననిని

* * *

అస్తి నాస్తి యన్న ఆ చికిత్సకు
నాడు పాత్రమయ్యె నాతి నడుము
అస్తియైన నాస్తి అనిపించు దేవతా
వస్త్రపితతి దిగియె-పద పద పద

* * *

వెళ్ళిపోయినాయి పెళ్ళిసంగీతప్ప
రోజులిపుడు చాల మోజు దిగ్రి
వంటరాదుగాని పైపెత్తనము హెచ్చు
నేటి భార్యలకును-నీ పావ.

* * *

అమృతమ్ము వంటి ఆకాశవాణి కా
ర్యక్రమాల వినవ అద్భుతమ్ము
రేడియోలకొని. కరెంటు దండుగచేయు
బుద్ధి మార్చి. నేర్పు పొదుపు-పదమ

* * *

వరము దేవతలకు వార్ధక్య శూన్యత
వారికంటె నేటివారే ఘనులు.
బూజుపట్టి పోరు రాజకీయాలలో
(ఛాన్సు)సాము ముదుసలులదె-సదర పదస

* * *

కాస్త సెంటిమెంటు కూస్త సెక్సపీలు
కాస్త ఘాటుప్రేమ కూస్త భక్తి
అతికిచూడు వచ్చునది సినిమాకథ-
మానిసీ సనీమా మానిసీను.

కీర్తిశేషులు
—పంతుల శ్రీరామశాస్త్రి

మంగులంలో ప్యాలాలు చిటపటమంటున్నాయి. ఎంత వేడి ఎక్కువ అవుతే అంత పెద్దపువ్వుల్లాగా ప్యాలాలు వేగుతాయని యింకా ఊదుతుంది. ఊదడం ఆపింది.

'తమ్ముడు నా దగ్గర్నే ఉంటడు'

ఉరిసిన నీళ్ళతో నిండిన పళ్ళెంలోని నీళ్ళు అవుతల పారపోసి వచ్చి మళ్ళీ కూర్చున్నాడు గంగపోషం.

చాటలో పోసిన ప్యాలాలు కొన్ని తీసుకుని ఒక్కొక్కటి నోట్లేసుకుంటూ నములుతున్నాడు

'నువ్వు పంతులింట్లనే పని జేసుకుంట ఉంటివి. మరి తమ్మున్ని ఎవలు ఆడిపిత్తరే?' తానులేని లోటు జ్ఞప్తి తెస్తూ.

'నేను పంతులింట్ల పనిజేత్తె. నువ్వు తమ్మున్నాడిచ్చుటానికి బడికి వోక ఇంటికాడ వుంటావా?'

'అవు! మరి లేకపోతె ఎట్ల?

'మన బతుకులెట్లయిపాయెరా?'

దీర్ఘనిశ్వాసం.

'గడియ పురుసతు లేదు. గవ్వ రాకడ లేదు. నా పాపిపని కోసం నువ్వు సదువు బందువెత్తె ఎట్లర? నేనే ఎట్లన్న నగ వెట్టుగుంటగని ఈ యేడన్న నువు మల్ల బడికివోర'

'మరి ఇంటికాడ కావలి ఎవలుంటరె నువు పనికోతె?'

మళ్ళీ నిట్టూర్పు.

గుడిసె అంతా కలయ జూసిన చూపు.

కూలే గోడలు.

రాలే మన్ను.

దురిసిన కమ్మలు.

ఉరిసే గుడిసె.

బూరుగు చెక్కల తలుపులు.

అది యిల్లు అనే కంటే పందుల కొట్టం అంటే బాగుంటుందేమో.

ఎలుకలు. పిల్లులు. కుక్కలు. సొగ్రా ఎల్లా.

గుడిసె.

మరోసారి నిట్టూర్పు.

తానొక చోట.

పెనిమిటి ఒక చోట.

తలపులు ఒక చోట.

తనువులు ఒక చోట.

ఏకాంతం.

ఎడబాటు.

పిడికెడు మెతుకులకోసం ఎంతదూరం పోవాల్సి వచ్చింది!

ఎంత మందికి దూరం కావాల్సి వచ్చింది!

ఎన్ని ఆప్యాయతల్ని. ఎన్ని సుఖాల్ని వదులుకోవాల్సి వచ్చింది. చలీ. ఆకలీ దూరం చేయాలని గంగపోషం కరకర నములుతున్న ప్యాలాల చప్పుడు కటకట కిటకిట.

ఎక్కడో బల్లి 'కిచకిచ' అంది.

'చాచాచా' బల్లి పలుకుకు ప్రతిగా పలికింది ఎల్లవ్వ.

ఏదో మాట వరసకు బడికి పొమ్మన్నది గని వాడు బడికివోతె తనకు పనియింట్ల యెత్తదా అసలు? అప్యాయంగా వాత్సల్యంగా. ప్రేమగా అలా జరిగితే మంచిగుండునని ఆశగా అనుకుని అన్నది గని తను అనుకున్నట్టు సాగద్దా సంసారం!

ఒక్క కొడుకును సాకలేని బీదతనం.

ఇంత భారమైన బ్రతుకెందుకో?

మళ్ళీ నిట్టూర్పు. నిశ్వాస.

'మరి పోతగని, నాకు రోజు గిలాసెడు పాలు వోత్తవ?'

మంచంలో అటూ ఇటూ కదులుతున్న తమ్మున్ని జోకొడుతూ గంగపోషం.

'పాలెక్కడియి బాంచెన్?'

చాటలోని ప్యాలాల గింజలు ఓరెండు తీసుకుని నోట్లేసుకుంది.

మంగులం కలువుతూనే వుంది.

"పంతులింట్ల మూడు బర్లున్నాయి గదనె? నువ్వే పిండుతవు గదనె? నాకు రోజు గిలాసెడు పాలు వొయ్యి. బడికి వోత."

అవును.

తాను నిత్యం పిండే పాలు.

తనకూ. తనవాళ్ళకూ చెందని పాలు.

పంతులు పాలు.

'అబ్బో! అవి మనయిగాదు. పంతులోల్లయి బిడ్డ! గట్లనద్దు కండ్లు వోతయి.'

అటు యిటూ బెరుకుగా చూసింది.

కొడుకు మాటలు ఎవరన్నా విన్నారేమోనని.

'మరి పంతులు కొడుక్కి రోజు చెంబుడుపాలు నువ్వే తాగిపిత్తవుగదనే'

అవును.

నిజమే.

తాగిపిస్తుంది.

బతిమిలాడుకుంట తాగిపిస్తుంది.

తాగకపోతే ఎంతో బాధపడుతున్నట్టు నటిస్తుంది.

కాని నోరువిడిచి అడిగే తన కొడుక్కు.

ఒక్క చుక్క.

ఒక్కటంటే ఒక్క చుక్క.

తాగిపిస్తే ఒట్టు.

బర్రె ఈనిన తెల్లారి పంతులమ్మ పెట్టిన జున్ను తప్ప.

'మరి అవి.... అల్ల బర్లే గద కొడక' నీరసం.

ఆ మాటల్లో తనకే విశ్వాసం లేని నిశ్వాసం-నీరసం.

'గిపాటెన్నవాయె ఊరు మనదిర। ఈవాడమనదిర।బర్లుమనయిర। బర్ల పాలు మనయిర। దొర ఏందిర? దొర తన మేందిర?' ఆక్కిరి బిక్కిరిగా,పాడినట్టుగా కాకుండా చదివినట్టుగా పాడాడు.

ఉలిక్కి పడింది.

'మెల్లగ వాదు ఎవలన్నయిన జిక్క' అటూ యిటూ మళ్ళీ బెరుగ్గాచూసింది.

## చిటుకులు

**వైద్యో-నా రాతయో-హరీ**

ఎపెండి సైటిస్ కనుక్కోలేక
ఉప్పు వాము తినిపించి
పీకలమీదికి తెచ్చాడు నాటు వైద్యుడు.

ఉప్పు-వాముతో పోయే నొప్పికి
ఎపెండిసైటిస్ అని కోసి అప్పులో
పీకలదాకా దింపాడు నగర వైద్యుడు.

—భండారు పర్వతాలరావు

ఎవరైనా వినిఉంటే మళ్ళీ వారినుండి ప్రమాదం రాకుండా.

'ఈల్లు పంతులోల్లు.దొరలు గాదు గద బిడ్డ.'

'మరి టోరెంల లచ్చిగావోల్ల అవ్వ గాల్లె వలయో బర్లు జూత్తంది గదనే.అల్లు సగం ఈల్లు సగం పాలు తాగుతున్నరు. మరి మనకు సగం పాలు ఎందుకు రావే?'

మళ్ళీ బెదురుగొడ్డూ బెరుకుచూపు.

అది మాత్రం నిజం.

పైకి అనలేని నిజం.

సాదడంలో వాల్లకూ తనకూ తేడా లేదన్నది నిజం.

'అల్లేమొ పాలుకు తీసికోని సాత్తున్నరు. మనం గట్ల కాదు గద. మనం వాల్లంట్ల పనిజేసెటోల్లమైతిమి. మనకేమో జీతమిత్తరు'


'ఎంతిత్తరే?'

'నెలకు ముప్పయి. యింత సల్దిబుల్దీ'

'నీ యవ్వ. పొద్దుందాక తెల్లందాకా నువ్వు అన్ని పన్లు జేత్తవు. గడ్డి కోసుకత్తవు. పెండదీత్తవు. పాలు పిందుతవు. బొల్లు తోముతవు. ముప్పయి జీతమాయె. నీయవ్వ। జీతం బందువెట్టు' మనసు విప్పి మాట్లాడుకునే సమయం ఎన్నాళ్ళకు దొరికింది.

నిత్యం పని. తీరికలేని పని.

తీరికలో బయటపడ్డ కొడుకుకు గల తల్లిప్రేమని చూసి నోట మాట రాక ఉక్కిరి బిక్కిరి అయింది. నమూలుతున్న ప్యాలగింజ తోసరం తప్పినట్టయింది. పొడిపొడిగా దగ్గి అదుపులోకి తెచ్చుకొంది.

మంగులంల ఏంచిన ప్యాలాలు చాట్ల పోసింది. మరోవాయి మక్కలు పోస్తూ ఉత్సాహంగా అంది.

'మరి బడి కోతవా?'

'పోతగని. మరి నేను చెప్పినట్టు జెయ్యాలె.'

"ఏంటదిర."

'పంతులు బర్లు మనవాకిట్ల కట్టేసుకోవాలె. మనకు సగంపాలు ఆల్లకు సగం పాలు. నువ్వేమొ పాలమ్ముకుంట యింటి కాన్నే ఉండచ్చు. పంతులింటికి నువ్వు వోవద్దు. నేను పోనే పోను. యిగ సార్లు నాకు పని జెప్పరు. పంతులు కొడుకు తర్గ నేను గుడ పాలుదాక్కుంట మంచిగ బడికోత.'

నిజమైనా!

'తప్పు! అట్లనద్దు.కండ్లువోతయి!'

'ఎందుకే? పంతులు బర్లకు మొత్తం నువ్వే సగ వెట్టవడితివి. ఆల్ల జాగాలున్నందుకు అన్ని ఆల్లకేనాయె. మరి మన జాగల కట్టేసుకుంటె మనకు సగం పాలు రాద?'

ఆశ్చర్యం.

అమాయకత్వంలో అన్నీ నిజాలే.

తరం మారితే బలం మారుతుంది.

ఈ సంగతి తనకు తట్టనందుకూడా ఆశ్చర్యం.

పనికి. పని ఫలితానికి.

పని దోపిడికీ, శ్రామిక భాగస్వామ్యానికీ యింత దగ్గరి పోలికలూ, తేడాలూ-

ఇన్ని రోజులుగా బంగబారిన తన మెదడుకు తట్టనందుకూ—

అనుకోకుండా.

అమాయకత్వంలో.

## శబ్ద చర్చ

శిష్యుడు: 'నెయిల్‌కట్టర్'ని మన వాళ్ళు యేమనేవారు గురూ?



గురువు: నఖదారణము. నఖ నికృంతనము అనేవారు. అంటే గోళ్ళు కత్తిరించుకొనే పనిముట్టు అని అర్థం.

కొడుకు నోట్లోంచి ముత్యాల్లాంటి నిజాలు జారిపడ్డందుకూ—

ఆశ్చర్యం.

తమాయించుకొన్న రాజీతనం.

'పెద్ద పెద్దోల్లు గట్ల పాలుకియ్యరు బిడ్డ! నేను గాదంటె ఆల్లు యింకోల్లను జీతం బెట్టుకుంటరు."

'ఎవలుండద్దు జీతం.'

'ఎవలూరుకుంటరు బిడ్డ? పూటకు గతి లేనోల్లు మన తీర్గ ఎందరు లేరు? గట్ల నువ్వన్నట్టుంటె మంచిగనే ఉండుగని.'

మళ్ళీ మంచంలో అటూ యిటూ కదిలాడు. మంచంలోని పసికందుని జోకొడుతున్నాడు గంగ పోషం.

పొయ్యిలో మళ్ళీ ఊదుతోంది.



'గక్కదెక్కనోళ్ళ నువ్వు యిపుడు పాడిన అసోంటిగా పాటలు పాడెటోల్లచ్చి పాలేరోల్లందర్ని కుప్పేసి జీతం బెంచెదాక పని బందు వెట్టిచ్చి, జీతాలు వెంచి పిచ్చిరనట. మీనాయిన్న జెప్తుండె. మొన్న వచ్చినపుడు- మన ఊర్లె గూడ గసోంటోల్లచ్చి అందర్ని కుప్పేత్తె మంచిగుండు. నువ్వన్నట్టే అవుతుండె.'

మొదలైంది.

ఎల్లవ్వలోనూ ఆలోచన మొదలైంది.

మొదలైంది

ఏడుపు మొదలైంది.

మంచంలో పడుకొని ఏడుస్తున్న పసికందును ఒక్క అంగలో వచ్చి తీసుకుంది.

పసికందు శరీరం మసలుతోంది.

వాడికి జ్వరం.

మూర్రోజుల్నుంచి విడవనిముసురులా ఒకటే జ్వరం.

మందులు లేవు.

ఆ వూళ్ళోనే మందులు అందుబాటులో లేవు.

డాక్టరూ లేడు.

ఆ వూళ్ళో అందుబాటులో ఏ డాక్టరూ లేడు.

పక్క పల్లెనించి ప్రయివేటుప్రాక్టీసు చేసే కాంపౌండరు ప్రతి రోజు వచ్చేవాడు.

మూర్రోజుల్నించి బయట బురదలో కాలు తీసి కాలు పెట్ట రావడం లేదు. పొరుగూర్నుంచి ఆ కాంపౌండరు సైకిల్ మీద రావడం లేదు. పెద్దవాగు పొంగింది. వాగులో పోసిన మట్టి తోవ ప్రవాహానికి కొట్టుకపోయింది. నిన్నట్నుంచి తుమ్మల కుంట అలుగువారుతున్నది.గుట్టల్లబర్రెలు ఒకటే పరుగులు.

చెరువులు కుంటలు అన్నీ నిండాయి. ఎటు చూసినా నీళ్ళే. ఆ వూరిచుట్టు నీళ్ళే. ఆ వూరి తోవలన్నీ బందయినాయి. పసికందును చంక నేసుకొని పక్క పల్లెలో ఉన్న కాంపౌండరు వద్దకు పోదామన్నా పోరాదాయె! ఎట్లు? ఏం జెయ్యాలి?

ఎల్లవ్వ ఆకొడుకు ముచ్చటమరిసి ఈ కొడుకు గూర్చి మనస్సు కలికలి అయింది.

మతలబు చెప్పుదామన్నా ఎవలు వోతరు? పంతులింట్ల ఫోన్ మా వుంది.

మల్లోసారి అడిగితే: అబ్బో యింకేమన్న ఉందా? విస్సహాయంగా నిట్టూర్చింది.

ఫోన్‌తో పాటు పంతులు. పంతుల్తో పాటు పంతులింట్లోని పని యాదికి వచ్చి ఉలిక్కి పడింది.

'అయ్యో! యాల్లయినట్టుంది. కోపాని కత్తరేమో!' అను కొంటూ పసి కందును జో ట్టింది.

కుక్కి మంచంలో పడుకోబెట్టి రొమ్ము నోట్లో కుక్కింది. పసి కందు పాలు చీక కుండానే మళ్ళీ నిద్ర బోయాడు.

ఛాతీ సలుపుతోంది.

పసి కందు మూడ్రోజుల్నించి చీకని పాలు సేపులొచ్చి సలుపుతున్నాయి. పాలు పద్దనుకున్నా ధారలు కారుతూ రవిక తడుస్తోంది.

పాలు చీకక శరీరం అంతా సలుపుతూ జ్వరం వచ్చినట్టుగా మెలి తిరిగిపోతోంది.

బాధతో కళ్ళల్లో నీళ్ళు సుళ్ళు తిరిగాయి.

కొంగుతో కళ్ళొత్తుకుంది.

తడిసిన రవికను కొంగుతో తుడుచు కొంది. అవి పాలు—

తన పాలు—పుత్ర వాత్సల్యం పాలు—

అలా బాధపడటం తన పాలు—

బాధపడుతూనే పని చేయడం తన పాలు—

పని చేయడంలో మొదటి పాలు.

అదే మొదటి పాలు!

## చివరి పాలు

ఇంట్లో పంతులు.

కుర్చీలో పంతులు.

ఎవరికి పండుగ?
ఎవరికి సుఖం?
[illegible] మాత్రాన
గొర్రెకు పండుగకాదు—
[illegible]వానికే!
[illegible] మాత్రాన
కూలివానికి సుఖంలేదు—
కోటీశ్వరునికే!
—[illegible]

ఫోన్ వద్ద పంతులు.

చీకాకు.

ఒకటే చీకాకు.

ఫోన్ పని చేయక చీకాకు.

ఫోన్ పనిచేస్తే—

తన రక్త ప్రసారం జరుగుతున్నట్టు.

తన ఫ్యాక్టరీ నడుస్తున్నట్టు.

తన ఫ్యాక్టరీ ఇంటిఎదురుగా ఉన్నట్టు.

తనలోనే వున్నట్టు.

తనలోనే ఉన్నట్టు.

తన రక్తంలోనే కలిసిపోయినట్టు.

తన రక్త ప్రసారం జరుగుతున్నట్టు.

మూడ్రోజుల్నించి ముసురు.

లైన్ చెడిపోయినట్టుంది.

ఫోన్ ఆగిపోయినట్టుంది.

తన ఫ్యాక్టరీ ఆగిపోయినట్టు.

తన రక్తప్రసారం ఆగిపోయినట్టు.

తనలో తను కొట్టుకున్నాడు.

తిట్టుకున్నాడు.

గింజుకున్నాడు.

వెలుగులోని చీకటి పెరిగింది.

చీకటిలోని వెలుగు తరిగింది.

ఎల్లవ్వ పనంతా చేసింది.

పనెంతో చేసింది.

తడుస్తూ పని చేసింది.

పని చేస్తూ తడిసింది.

చలితో వణికింది.

గొడ్ల కొట్టంలోకి వెళ్ళింది. రెండు బర్ల పాలు పిండింది. పిండిన పాలచెంబులు ఇంట్లో పెట్టి మరో చెంబుతో వచ్చింది.

అది ఆవు.

అది తల్లిలాంటిది.

పాలివ్వడమే తప్ప కపటం ఎరుగని ఆవు.

అది కరెంటు వెలుగుకు రొచ్చులో ఒరిగింది

చారలు.

చారలు చారలు.

దాని ముఖమ్మీద కన్నీటి చారలు.

అది పెంకుటిల్లు.

అది ఉతికినట్టు లేదు.

అయినా చారలు.

వర్షపు నీరు ధారగా కారుతున్నట్టుగా ఆ కన్నీటి చారలు.

బూసులు.

ఆ కళ్ళల్లో బూసులు.

ఆ కళ్ళలో ఎరుపు.

ఆవు ఏడ్చి ఏడ్చి ఎరుపు.

'హై' అంటూ ఆవును కదిలించింది.

లేవలేదు.

అది నిస్సత్తువతో లేవలేదు.

పక్కనున్న చొప్పబెండుతో కొట్టింది.

అయినా లేవలేదు.

ఎంతకూ లేవలేదు.

ఎంత చేసినా లేవలేదు.

పల్లి పిండి తౌడు కలిపి కుడితి తెచ్చి ముందు పెట్టింది.

అయినా లేవలేదు.


వంగి తోక పట్టి లేపింది.

లేవలేని ఆవు తోక విసిరింది.

అది ఛాతీలో తాకింది.

ఎల్లవ్వ గుండె ఝల్లుమంది.

పాల చెంబు ముందేసుకుని కూల బడింది



ఆవు కళ్ళల్లో పొంగిపొరలే కన్నీళ్ళు.

పసికందు గుక్కపట్టి ఏడుస్తున్నట్టుగా ఉలికిపాటు.

పసికందుకు జర్వం.

మూడ్రోజుల జ్వరం నుంచి ఒక్క బుక్క చీకని పాలు.

సేపులొచ్చి తీపులెక్కిపోతున్న పాలు.

గడ్డ కట్టుకు పోతాయేమోనన్నట్లు సలుపుతున్న పాలు.

కసుక్కున దిగిన సీసా ముక్క చేసిన గాయంలోంచి చివ్వునచిమ్మిన నెత్తురులా రవికంతా తడిపాయి.

దుఃఖం.

కళ్ళు తిరిగాయి

కళ్ళల్లో నీళ్ళు సుళ్ళు తిరిగాయి.

ఈ ఆవు- తాను-

దీని దూడ- తన పసికందు-

లేప లేక పోయింది.

అంతకన్నా బలవంతంగా లేప బుద్ధి కాలేక పోయింది.

నిన్నటి దృశ్యం కళ్ళ ముందు కదలాడింది.

కోడెదూడ.

ముద్దుగా, బొద్దుగా, తెల్లగా పాలలా మెరిసే కోడెదూడ.

మూడ్రోజుల క్రితం దాకా ఉన్న కోడెదూడ.

మళ్ళీ...మళ్ళీ....
ఆంధ్రుల అభిమాన శీర్షిక
'వినాయకుడి విజిల్' పునః ప్రారంభం! చూడండి వారం విడచి వారం!

మూడ్రోజుల ముసురుకు మొన్నటి పగటి నుండి ఏదోలా ఉండి తెల్లారే సరికి శ్వాస వదిలింది.

ఆదేం రోగమో! చిటుకు రోగం! చిటికెలో మాయం!

మొన్న పగటి నుండి ముక్కుల్లోంచి నీరు కారి కారి నాల్గుసార్లు దగ్గింది.

అంతే-

తెల్లవారే సరికి కట్టె అయిపోయింది.

తన కళ్ళెదుట తన ప్రాణం. తన రూపం విలవిల కొట్టుకుంటూంటే.

తల్లి ప్రాణం ఎంత విలవిలలాడిందో?

ప్రాణం ఉన్న మనిషి.

నోరున్న మనిషి ఏడ్వగలడు.

ప్రాణం ఉండే నోరులేని జీవి ఎలా ఏడ్వగలదు?

మరెవరికి చెప్పుకో గలదు?

రాయి అయింది.

గుండె

చెరువయ్యింది.

అదే దృశ్యం.

తన తల్లి ప్రాణం కకావికలు చేసిన దృశ్యం.

ప్రాణం విడిచిన దూడను శ్వాస వుందేమోనని నాలుకతో స్పర్శ చూస్తూ మృదువుగా నాకుతున్న దృశ్యం.

కాలువలై కన్నీరు కార్చుతున్న దృశ్యం.

అది ఆప్యాయత.

అది ఎంత మమత.

అది మాటలకందని మౌనరాగం.


అది భాష కందని మౌనరోదనం.

అది తల్లి మనసు.

అది నోరులేని జీవాల తల్లి మనసు.

అది

కేశవర్ధిని...
పొడవయిన, ఒత్తయిన శిరోజాలకి తరతరాల రహస్యం



పోషణ నిచ్చే కేశవర్ధిని తలనూనే

అందగత్తెలందరూ తమ ఆకర్షణీయమైన శిరోజాల సౌందర్య రహస్యం తరతరాలకి అందచేశారు.

కొద్దిచుక్కల కేశవర్ధినిని ఒక చెంచాడు కొబ్బరినూనెలో కలిపి శిరోజాలకి రోజూ రెండుసార్లు బాగా రాస్తే అవి ఎంతో అందంగా, ఒత్తుగా, పొడవుగా, నల్లగా, నిగనిగలాడుతూ ఆరోగ్యంగా పెరుగుతాయి.

ఈ రోజునే కేశవర్ధిని కొనండి.

ఆరునెలలలోనే అందమైన శిరోజాలు పొందండి.




OBM 8473 TG

కేశవర్ధిని
తలనూనె

కేశవర్ధిని ప్రోడక్స్ (మద్రాసు)
మద్రాసు-600 092

అంబాఅంటూ గిలగిల కాళ్ళతోతన్ను కున్న దృశ్యం.

కట్టేసిన తనుగును గింజుకుంటూ మెడలు సారిస్తూ-

కన్నీరు కార్చుతున్న దృశ్యం.

ఆబగా రోజూ తాగే కుడితి బకెట్‌ను మూతితో పడగొట్టిన దృశ్యం.

ఎల్లవ్వ కళ్ళల్లో సు ళ్ళు తిరిగిన కన్నీళ్ళు.

తల్లి మనసు మేల్కొంది.

అప్పుడనగా వచ్చింది.

పసికందు ఎంతగా ఏడుస్తున్నాదో!

తల్లి మనసు కీడు శంకించింది.

వీల్లేదు.

అలా కావడానికి వీల్లేదు.

కోడెదూడలా తన కొడుకు చనిపోవ డానికి వీల్లేదు.

వెళ్ళాలి.

పసికందును చూసుకోవాలి.

వెనుదిరిగింది.

దూరంగా నిలబడి పంతులవేపు తిరి గింది.'

నిన్నటి దృశ్యం.

అదే!

ఫోన్ చేసి డాక్టర్ను పిలుస్తే మంచి గుండుననుకున్నది.

పంతులుకు చెప్పలేక పంతులమ్మకు చెప్పింది.

ఎవరికో ఫోన్‌చేస్తూ చూసిన ఆచూపు.

ఫోన్ అడగడానికి ఎన్నిగుండెలుఅన్న ట్టుగా ఆ చూపు.

అది గర్వం.

అది కోపం.

అది అసహనం.

అది వాటన్నిటిని మించిన మేలిమి చిరునవ్వు.

'ఆ డాక్టరుకు ఫోన్ లేదట'అని తనను చూచిన దృశ్యం.

కళ్ళముందు కదలాడి భయంతో వెను తిరిగింది.

పంతులమ్మ చెవిని వేసింది. పంతు లమ్మ పంతులుకు చెప్పడానికి వచ్చింది.

ఏమంటాడోనని చూస్తూ దూరంగ ఎల్లవ్వ.

దగ్గరగా పంతులమ్మ.

'ఈ రోజు కూడా పొదుగు ముట్టనిత్త లేదట పోసీ తియ్యండి'

## సూక్తిసుధ

అనిర్వేద శ్రియో

మూలమ నిర్వేదః పరం సుఖమ్।
అనిర్వేదోహి సతతం
సర్వార్థేషు ప్రవర్తకః॥

ఉత్సాహం సంపదకు కారణం; ఉత్సాహమే గొప్ప సుఖం. అన్ని పనులకు మానవుని ప్రోత్సహించేది ఉత్సాహమేకదా!

—వాల్మీకి

విన్నాడు.

కనుబొమ్మలు ముడిచాడు.

వియత్తలం మీద విరిగి పడ్డట్టు అయి నాడు.

'నిన్నట్నించి పాలు పిండడం లేదా?'


అది ఆశ్చర్యం.

అది అసహనం.

అది ఆజ్ఞ.

అది వాటన్నింటిని మించిన చిరు నవ్వు.

'అవును. అది నిన్నటి నుంచి ఒకటే కంటి కేడు ధారలు. పోసీ తియ్యండి. ఉన్న పాలు చాలు. ముసురు గదా! తాగ డానికి కొనడానికి ఎవరు రావడం లేదు గదా! పాలవ్యాన్ రోడ్డు పాడై రావడమే లేదుగా! పోసీ తియ్యండి ఈ రోజుకి.'




'పాలు మిగులుతున్నయని, పాలవ్యాన్ వస్తలేదని పాలు పిండొద్దా? యివ్వాళ పిండకపోతే రేపు పిండనిస్తుందా? పిండాలి లేకపోతే అలవాటు తప్పుతుంది. ఆ తర్వాత పాలివ్వడమే మానేస్తుంది. అల వాటు తప్పనీయొద్దు. పాలివ్వడం మాన నీయొద్దు.'

'చూసుకుంట గూడ ఎట్లా పిండ మంటరు బాంచెను. నిన్నట్నుంచి కుడితి తాగుతలేదు. గడ్డి ముట్టుత లేదు. పన్న కాన్నుంచి లేత్తలేదు. పొదుగు ముట్ట నిత్తలేదు. అది దూడబోయిన దుక్కం ఉన్నది.ఏంచెయ్యాలె! బాంచెను '

'ఎట్లన్నజేసి అలివి తప్పకుంట చూడాలెగద.'

ఆ పలుకుల్లో ఎంత సానునయత.

'సైకిల్ మోటార్నిచ్చి డాక్టర్ను పిలి పించినా అది బతుకకపాయె. నాకు మాత్రం దుఃఖంగాలేదా! అది బతికుంటే రెండువేల కోడెదూడ కాకపోవునా? అది చస్తే నాకు మాత్రం నష్టం గాదా!అయితే పోయిందానికి ఏడ్చుకుంట కూర్చుంటే పోయింది వస్తుందా? పోయింది రాదు. కాని ఉన్న ఆవు కూడ పాలు ఎగవెడు తుంది. నేనొస్త పద! పిండుదాం.'

కుర్చీలోంచి లేచాడు పంతులు.

విధిలేక మళ్ళీ చెంబు తీసికొని కొట్టం లోకి వెళ్ళింది ఎల్లవ్వ.

ముళుగర్రతో నాలుగయిదు బలంగా బాదాడు పంతులు.

'అంబా! అంబా!'

అరచింది ఆవు.

లేచింది ఆవు.

స్థాణువులా నిలబడిపోయింది ఆవు.

ఆవును కొడ్తుంటే విలవిల కొట్టు కొంది ఎల్లవ్వ.

పంతులమ్మ కళ్ళు మూసుకొంది.

పంతులు పని నెరవేరింది.

పిండలేక పిండలేక పాలుపిండింది ఎల్లవ్వ.

అలసిపోయాడు.

ఆ చిన్న పనికే సొలసిపోయాడు.

చలిచలిగా—

మనసు వెచ్చదనాన్ని వాంఛిస్తోంది.

వేణ్ణీళ్లతో కాళ్ళు చేతులు కడుక్కొని

మళ్ళీ కుర్చీలో కూర్చున్నాడు పంతులు.

పంతులు మనసులోని మాట గ్రహించినయిల్లాలు.

చిక్కగా, కాగిన పాల గ్లాసును ఎల్లవ్వతో పంపింది.

చలి—

ముసురు—

వానలో తడసి శరీరంలోంచి కారిపోయిన వెచ్చదనం కడుపులోకి కావాలని కోరుతున్న ఎల్లవ్వకు గ్లాసు చేతుల్లో వెచ్చగా తగిలింది.

పాలగ్లాసు అందుకొన్నాడు పంతులు.

ఎల్లవ్వ చేతికొచ్చిన వెచ్చదనం చేజారిపోయింది.

పని చేసి చేసి తన సత్తువంతా పోయింది

తన చేతిలోని సత్తువనిచ్చే పాలూ పంతుల్ని చేరిపోయాయి.

గోడకు ఒరిగి.

ఆపేక్షగా.

ఆలోచనగా.

అవలోకనగా.

వన్నె తరగని మందహాసం.

తీపి గుళికల పసిడి పలుకుల సుతిమెత్తని పెదవులు.

చీమకూడా అపకారం చేయని జీవ కారుణ్య తేజస్సుతో విరాజిల్లే ఫాలం-

ఆ పంతులు-

పంతులు బడిపంతులు కాదు.

కరణం పంతులూ కాదు

సర్పంచు పంతులూ కాదు.

పంతులు రిజర్వుడు.

ఆ వూరే ఒక పాఠశాల అయితే అతడు పెద్ద పంతులు.

ఆ వూరు ఒక దేశమే అయితే అతడు దానికి రాజు.

అందుకే పబ్లిక్ ఫోన్ వారింట్లోనే ఉంటుంది.

పోస్టాఫీసూ వారింట్లోనే ఉంటుంది.

పోస్టాఫీసంటే రూం ఏదీలేదు.

వరండాలో పెట్టెకు తాళం వేసికొని పోవడం రావడం అంతే.

ఫోన్ మాత్రం యింట్లో లోపల ఉంటుంది.

అక్కడి కెవరు పోరు.

ఎవరూ పోలేరు.

అంతదూరం అది.

అంత అంతరాల దూరం అది.

పంతులు రాజు. ఎక్కడో పెట్టిన పైపుల ఫ్యాక్టరీకి రాజు.

ఆ ఫ్యాక్టరీ ఢిల్లీ అయితే ఈ 'వూరు తల్లి' కన్న కొడుకే ఢిల్లీరాజు.

అందుకే జిల్లా కేంద్రంలో రెండంతస్తుల మేడలు మూడు కట్టినా, నాల్గు రూంలు తప్ప అంతా ఏవేవో ఆఫీసులకు కిరాయకిచ్చాడు.

అతడు

సాదాగా.

సీదాగా.


మల్లెపూవులా.

ఖద్దరు లాల్చీలా.

ఎంతో సాత్వికుడు.

అతడు నిష్ఠ.

శాఖాహారం మీద నిష్ఠ.




మాంసాహారం అసలు ముట్టడు.

పంతులు జాతిపిత మతం.

స్ట్రిక్ట్లీ వెజిటేరియన్.

పాలు.

తల్లిపాలలా శ్రేష్ఠమైన పాలు.

ఆడిన మాట తప్పనందుకు మెచ్చుకోలుగా ఆవును ప్రాణాల్తో వదిలేసిన పులి ఆ రోజు నుంచి మనసు మార్చుకొని మాంసాహారమే ముట్టనని ప్రతిజ్ఞ చేసి ఆ ఆవుపాలే రోజూ నిష్ఠగా తాగుతున్నట్టుగా ఆ పాలు

కోడె దూడపై ఎంత ప్రేమ!

అటు పులికీ యిటు పంతులికీ!

దానికి జలుబు చేసిందో లేదో అలా ఫోన్ చేసి మోటార్ సైకిల్ పంపి డాక్టర్ని పిలిపించాడు.

ఆ చచ్చిన దూడ దెంత భాగ్యం!

తన పసికందుకైనా కలగని భాగ్యం!

ఎంత ప్రేమ!

కోసేదాకా తెలియని కసాయి ప్రేమ.

'ఏందిర లంజకొడుకా' మీంచి దిగని ఒకనాటి పంతులు ఈనాడు పూర్తిగా మారిపోయాడు.

జాతి పిత మతం పట్టి 'రా! రా! పోరా!' కోరలు కూడా పీకేసుకొని పాతేశాడు.

ఆ పాదే కొత్త మొగ్గలేసి.

తిన్నావా! బాగున్నావా! అని పలకరిస్తున్నంత మాత్రానికే.

ఆ వూర్లో అందరికీ ఎంతో సంబరం.

అయినా భయం.

పంతులు ఆ చూపు చూస్తేనే భయం.

ఆ చూపు.

ధ్యానైక ప్రసన్న తీక్షణ మందహాస ప్రేమైక.

ఆవుని చూసి కరిగిపోయిన పులి.

అసలు మాంసాహారమే మానేసినట్టుగా.

పంతులు పాలు తాగుతున్నాడు.

అవి పాలు.

ఒక్కొక్క బుక్కెడే తాగుతున్న పాలు.

రొమ్ములో ఒరిగిన గోవుపాలు.


రొమ్ములో ఒలికిన పాలు.

పొదుగులోని పాలు.

ఛాతీలోని పాలు.

రవికంతా పాలు.

రక్తమంతా పాలు.
తన కండలు. తన పెనిమిటి కండలు.
ఎందరివో కండలు
ముక్కలు ముక్కలుగా
మంచులా కరిగిన
గ్లాసులోని పాలు
తన సత్తువ. తన నెత్తురు
ఎందరిదో సత్తువ. ఎందరిదో నెత్తురు.
కరిగి మరిగి తెల్లనైన పాలు.
ఎర్రని రక్తం—
ఎర్రని రక్తం—
తెల్లని పాలు-
అన్నీ పంతులు పాలు-
రవికంతా పాలు-
రక్తమంతా పాలు-
మూడ్రోజుల్నుంచీ చీకక నలుపుతున్న పాలు.
తను పాలు.
తన పెనిమిటి పాలు.
తన కొడుకు పాలు—
కష్టమంతా తమ పాలు-
ఫలితమంతా పంతులు పాలు-
ఫలితంలో తమకు చివరిపాలు.




అవును.
అలివి తప్పకూడదు.
తన పెనిమిటి చచ్చినా.
తను చచ్చినా. పసికందు చచ్చినా!
అవును.
అలివి తప్పకూడదు.
పనిని వదలకూడదు.
కడుపునిండ కూడు ఉండకూడదు.
అంతే!
పంతులు అంతే!
వీల్లేదు.
అలా కావడానికి వీల్లేదు.
ఉలిక్కి పడింది.
పసికందు గుక్కపట్టి ఏడుస్తున్నట్టుగా
గుండెల్లో గుబులు.
కీడు శంకించింది మనసు.
దించాలి.
దీన్ని ఎదిరించాలి.
అప్పుడనగా వచ్చింది.
ఇంకానా!
ధైర్యం కూడ గట్టుకొంది.
ఎంగిలి గ్లాసు తీసి కడుగకుండానే చెప్పకుండానే గబగబ వెళ్ళిపోయింది.
గబగబ వెళ్ళి నిద్రోయిన బాబుని హృదయానికి హత్తుకుంది.
జ్వరం.
ఒళ్ళు కాలుతున్న జ్వరం.
బయట వర్షం.
మళ్ళీ వర్షం.
ఒకటే వర్షం.
కాదు.
అవి పాలు.
ప్రకృతి అంతటా పాలు.
అంతట నిండిన పాలు.
తమ పాలు.
చివరి పాలు.

